చెన్నూర్‌లో కాంగ్రెస్ నాయకుల బాహాబాహీ

ఓ వైపు ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం జరుగుతుండగానే గొడవ

చెన్నూర్, సెప్టెంబర్ 6 : మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో శుక్రవారం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్ భూమి పూజ చేసి, ఆపై అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతుండగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బాహాబాహీకి దిగారు. ఇటీవల చెన్నూర్ పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఖరారు అయింది. ఆయనకు స్వాగతం పలికేందుకు డప్పులు ఏర్పాటు చేయాలని భీమారం మండలానికి చెందిన చేకూర్తి సత్యనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే వివేక్ పీఏ చెప్పారు. అందుకు అవసరమైన రూ. 25 వేలు ఇస్తానని పీఏ చేకుర్తి సత్యనారాయణ రెడ్డికి చెప్పారు. అయితే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యక్రమం రద్దుకాగా, డప్పుల వాళ్లకు ఇచ్చే డబ్బులు గురించి సత్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ పీఏను అడిగారు. ఆ డబ్బులు తాను ఇస్తానని చెప్పాడు. శుక్రవారం ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీ పర్యటన సందర్భంగా చేకూర్తి సత్యనారాయణరెడ్డి ఎమ్మెల్యే పీఏను మరోసారి డబ్బులు అడిగాడు. చెన్నూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మూల రాజిరెడ్డికి ఇచ్చానని ఎమ్మెల్యే వివేక్ పీఏ సత్యనారాయణరెడ్డికి చెప్పాడు. అంతేకాకుండా డబ్బులు ఇవ్వలేదా? అంటూ అక్కడే ఉన్న మూల రాజిరెడ్డిని ఎమ్మెల్యే పీఏ అడిగారు. దీంతో తాము డప్పుల వాళ్లకు డబ్బులు ఇవ్వమని, భీమారంలోని మరొక నాయకునికి రూ. 23 వేలు పంపించామని మూల రాజిరెడ్డి చెప్పారు. రూ.25 వేలు ఇస్తే.. మీరు రూ. 23 వేలు ఎలా పంపిస్తారని ఎమ్మెల్యే పీఏ ప్రశ్నించారు. కాగా, డబ్బులు తీసుకున్న ఆ నాయకుడు డప్పుల వాళ్లకు డబ్బులు ఇవ్వలేదు. దీంతో ఇప్పటికే తాను డప్పుల వాళ్లకు డబ్బులు ఇచ్చానని, డప్పులు పంపించింది తానైతే.. ఇంకొకరికి ఎలా డబ్బులు పంపిస్తావని సత్యనారాయణరెడ్డి.. రాజిరెడ్డిని ప్రశ్నించాడు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. ఒకరిపై ఒకరు చేయిచేసుకునే దాకా వచ్చిందని కాంగ్రెస్ నాయకులే చెప్పుకుంటున్నారు. ఇద్దరు నాయకులు తీవ్రంగా ఘర్షణ పడుతుండగా తండ్రీకొడుకులైన ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీ పక్కనే సమావేశం నిర్వహించడం కొసమెరుపు.

అలిగిన కాంగ్రెస్ నాయకులు

చెన్నూర్‌లో ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్ పాల్గొన్న అధికారిక కార్యక్రమంలో వేదికపైకి కొంతమందిని పిలిచారు. మరికొందరిని పిలవకపోవడంతో వారు అలిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎలాంటి పదవులు లేని నాయకులను వేదికపైకి పిలవడంపై అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎస్ఆర్‌పీ-3గనిపై హెల్ప్ డెస్క్ ప్రారంభం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 6 : శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3గనిలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం గని మేనేజర్ వెంకట్రావ్ ప్రారంభించారు. అనంతరం గని వర్క్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ప్రారంభించినట్లు తెలిపారు. పదవీ విరమణ పొందిన, మరణించిన, అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు సీఎంపీఎఫ్, పెన్షన్, గ్రాట్యూటీ, వితంతు పెన్షన్ సెటిల్‌మెంట్, అలవెన్సులు, సీపీఆర్ ఎంఎస్ మెడికల్ కార్డులు, గ్రూప్ ఇన్సురెన్స్ స్కీం, కారుణ్య నియామకాలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే చోట పొందుపర్చడం జరుగుతుందన్నారు. మాజీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు టర్మినల్ బెన్‌ఫిట్ సెటిల్‌మెంట్‌కు హెల్ప్ డెస్క్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

14 నుంచి క్యారమ్ టోర్నమెంట్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 : తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాద్‌లో సబ్ జూనియర్, జూనియర్, యూత్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి రాచకట్ల బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తనుగుల రాజన్న తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 12వ తేదీలోపు తమ ఎంట్రీలను పంపాలని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

ఇంటింటికీ తాగునీరందించేందుకే అమృత్ పథకం

మందమర్రి, సెప్టెంబర్ 6: ఇంటింటికి తాగునీటిని అందించేందుకే ప్రభుత్వం అమృత్ పథకాన్ని అమలు చేస్తున్నదని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ గార్డెన్ మంజునాథ హిల్స్ కాలనీలో అమృత్ 2.0 పథకం క్రింద 41 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నీటి ట్యాంకు నిర్మాణం పనులను శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కొత్తగా ఐదు వేల ఇండ్లకు నీటి కనెక్షన్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఎఫ్‌టీఎల్‌లో కట్టిన ఇండ్ల కూల్చివేత జరుగుతోందని అన్ని అనుమతుల మేరకే నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. డ్రైనేజీలు, రోడ్లు లేని ప్లాట్లలో నిర్మాణాలకు అనుమతి ఇవ్వరాదని ఆయన అధికారులకు సూచించారు. మరో మూడు నెలలో క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ వంతెనను అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ కుమార్ దీపక్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, ఈఈ గంగాధర్, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు పల్లె రాజు, రఘు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 6 : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సీఐటీయూ) శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంట్రాక్టు కార్మికుల పోరుబాట వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఓసీపీలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 4న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఐటీయూ సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై కనీస వేతనాల అమలుకు, ఉద్యోగ భద్రతకు ఒత్తిడి తెచి పరిష్కారానికి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

గంగిపెల్లిలో హెఐవీ స్క్రీనింగ్ పరీక్షలు

జైపూర్, సెప్టెంబర్ 6 : మండలంలోని గంగిపెల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్యశాఖ దిశ ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేసే కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి అనిల్‌కుమార్ ప్రారంభించారు. 15 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ హెఐవీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు పేర్కొన్నారు. ఒక వేళ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితే మందులతో పాటు జీవన విధానం మార్చుకున్నట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు.

కౌటాలలో వర్షం

కౌటాల, సెప్టెంబర్ 6 : మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పగలంతా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనానికి సాయంత్రం కురిసిన వర్షం తో ఊరట కలిగింది. కౌటాల మండల కేం ద్రంతో పాటు, తలోడి, ముత్తంపేట, పార్డీ, సాండ్‌గాం గ్రామాల్లో గంట పాటు ఉరుము లు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

కౌటాల, సెప్టెంబర్ 6 : కౌటాల మండల పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యు లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎంఎల్ రాజు, ప్రధాన కార్యదర్శిగా చునార్కర్ గణపతి, అసోసియేట్ అధ్యక్షుడిగా లూర్గయ్య, మహిళా ఉపాధ్యాక్షురాలుగా శైలజ, కార్యదర్శిగా జాటోత్ సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్ రావు, సంఘం బాధ్యులు రవిశంకర్, రవి కుమార్, జయరాజ్, నారాయణ సింగ్, రమేష్, భీమయ్య ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 6 : పీటీజీ గురుకుల పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఓంకార్ కృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పీవో ఖుష్బూ గుప్తా చేతుల మీదుగా గురువారం అవార్డు అందుకున్నారు. దీంతో శుక్రవారం పీటీజీ గురుకుల పాఠశాలలో కృష్ణను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ ప్రవీణ్ బాబు మాట్లాడుతూ విధుల పట్ల నిబద్ధత ఉంటే గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, తిరోజా ఉన్నారు.

ముత్యంపల్లి పాఠశాల తనిఖీ

కాసిపేట, సెప్టెంబర్ 6 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సలహాలు సూచనలు ఇచ్చారు. ఎల్ఐపీ కార్యక్రమంలో జరుగుతున్న విద్య బోధన, విద్యా లక్ష్యాలను పరిశీలించారు. ఏడవ తరగతి ఇంగ్లీష్ టీచింగ్ క్లాస్, తెలుగు టీచింగ్ క్లాసులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఎల్ఐపీలోని అంశాలపై ఉపాధ్యాయులకు వివరించారు. ఇన్‌చార్జి హెచ్ఎం పుష్పలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనక్‌ప్రసాద్ చొరవతోనే సర్క్యూలర్ జారీ

రెబ్బెన, సెప్టెంబర్ 6 : ముఖ్యమైన పండుగలకు కొంత సమయం సింగరేణి ఉద్యోగులు హాజరు కావటానికి సింగరేణి యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేయటానికి ఐఎన్టీయూసీ సెక్రటరి జనరల్, మినిమం వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రత్యేక చోరవ తీసుకోవటం జరిగిందని బెల్లంపల్లి ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకుడు సంగెం ప్రకాశ్‌రావులు పేర్కొన్నారు. ముఖ్యమైన పండుగలు ఉగాది, శ్రీరామనవమి, వినాయకచవితి, జనవరి కొత్త సంవత్సరం లాంటి పండుగ సమయాలలో మాత్రమే వర్తిస్తుందన్నారు.

దవాఖానలో పండ్లు పంపిణీ

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 6 : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అంబేత్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యులు పండ్లు పంపిణీ చేశారు. సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు, మాజీ మండల అధ్యక్షుడు పోతపల్లి మాజీ సర్పంచ్ ఆసాది పురుషోత్తం, మండల ఉపాధ్యక్షుడు బైరం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

BOX OFFICE SHIVATHANDAVAME 2వ వారం
వినాయక చవితి శుభాకాంక్షలు
నేడే చూడండి శనివారం
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రవాగేంద్ర - కర్నూల్ 11.15,2.30,6.15,9.30PM
SVC పండిత ఎ/సి - ఆర్.సి.పుర 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,11.15,2.25,4.35 7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.00,3.35,7.10,10.45
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.05,4.15,7.25 10.30,11.00PM
PVR నెక్టవ్ మాల్ - కూకట్‌పల్లి 11.15,12.15,3.50,6.25 ,7.25,10.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.45,4.00,4.45, 7.25,10.30,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.25,1.05,3.40,7.15, 10.15,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.40,1.05,4.15,7.25, 10.30,11.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.25,1.15,4.05,7.40,11.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.40,1.15,4.05,7.20,10.55
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 9.40,1.55,3.45,7.20,11.55
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.15,12.35,4.05,7.35,11.05
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.15,12.35,4.05,7.35,10.50
Cinepolis డి.ఎస్.ఎఫ్ - ఉప్పల్ 9.15,10.00,12.35,4.05,7.35
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోదాడ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
రంగ 70 ఎ/సి - జేడీమెట్ల 11.00,2.15,6.00,9.15
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరామ కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
సాయిరంగ - మియాపూర్ 2.00,9.00PM
BR హైటెక్ - మాదాపూర్ 6.00,9.00PM
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.30,6.00,9.30
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.30
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
జగదాంబ - ఘట్‌కేసర్ 2.00,9.00PM
వరంగల్ జిల్లా
వెంకటరామ-వరంగల్
ASIAN జెమిని-వరంగల్
పివిఆర్‌యఫ్2 పివిఆర్- వరంగల్
ASIAN అంతేక - హన్మకొండ
ASIAN శ్రీదేవి - హన్మకొండ
METRO లక్ష్మి - మహబూబాబాద్
ఎసిఐఎ కృష్ణ - జనగాం
శాంభవి - కాజిపేట
ఆసంది - భూపాలపల్లి
కాకతీయ - పరకాల
శాంతి - మర్రిపెడ
మూలుగు - బాలాజి
అశ్విని - తొర్రూర్
జయశ్రీ - నర్సంపేట
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
విజిటి70 ఎంఎం- చేర్యాల
హర్షకకాముంధర్ - నేక్కొండ
ఖమ్మం జిల్లా
పవిత్ర - ఖమ్మం
పరమేశ్వర - కొత్తగూడెం
లలిత 70 ఎంఎం- ఇల్లందు
శ్రీవెంకటేశ్వర - పాల్వంచ
ఎఎంజి విజయ భాస్కర్ - భద్రాచలం
పీతారామ - మణుగూరు
శాంతి70 ఎంఎం - మదిర
సాయిబాలాజీ - సత్తుపల్లి
లక్ష్మీశ్రీవాస - అశ్వాపురంపేట
వాసవి 70 ఎంఎం- వైరా
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
ASIAN ఊర్వశి - గోదావరిఖని
శ్రీనివాస - జగిత్యాల
కిన్నెర 70 ఎంఎం- కోరుట్ల
లక్ష్మి 70 ఎంఎం-మెట్‌పల్లి
శ్రీవాస 70 ఎంఎం- చొప్పదండి
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
మహబూబ్‌నగర్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
పూర్ణశారధి - కల్వకుర్తి
వెంకటేశ్వర 70 ఎంఎం- వనపర్తి
SVC వెంకటేశ్వర - గద్వాల
పరమేశ్వర 70 ఎంఎం- షాద్‌నగర్
శ్రీరామ